క్లుప్తంగా

వర్షంలోను రైతుల దీక్షలు



రెంజల్(బోధన్): బందల్ల రోడ్డు కోసం భారీ వర్షంలోనూ గురువారం రైతులు రిలే దీక్షలను కొనసాగించారు. స్థానిక గాంధీ విగ్రహం ముందు చేపట్టిన దీక్షలు 30వ రోజులకు చేరుకున్నాయి. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రైతులు గొడుగులు పట్టుకుని రోజంతా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు గొల్ల సుదన్, పోతన్న, ఎల్‌వీసీ సాయిలు, పెద్దరాములు, గంగారాం, సగ్గరవి, శీలం రాజు, నుక్కరా జుగౌడ్, బుజ్జి, కొండల్‌వాడి శ్రీను, లోలపు ఒడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం కమిటీ ఎన్నిక



బోధన్: గంగ పుత్ర సంఘం పట్టణ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒంటిజడ భూమయ్య, ఉపాధ్యక్షుడిగా మల్లారం సడిపి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లావ్ సాయిలు, సహాయ కార్యదర్శిగా దాల్ మల్కా పోశెట్టి, కోశాధికారిగా దాల మల్కా శంకర్, సభ్యులుగా బొంత సాయిలు, రాయ్ కుర్ శంకర్, సాయిలు, పెద్ద లక్ష్మయ్య, వెండి రాములు, కోట నారాయణ, మేకల చిన్న సాయిలు ఎన్నికయ్యారు. మత్స్య సహకార సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కోట అబ్బయ్య, గంగాధర్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వేల్పూర్: మండల కేంద్రమైన వేల్పూర్‌లోని మదర్సా విద్యార్థుల పునరావాస కేంద్రంలో గురువారం వైద్య పరీక్షలు చేయించారు. భారీ వర్షానికి మదర్సాలోనికి నీరు రావడంతో అందులో ఉన్న విద్యార్థులను పునరావాస కేంద్రానికి తరలించి ఆశ్రయం కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగెల రాధామోహన్, ఉపసర్పంచ్ పిట్లసత్యం, కార్యదర్శి వినోద్‌కుమార్, వైద్య సిబ్బంది రాధిక, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఫిర్యాదులకు పరిష్కారం



రుద్రూర్: పెన్షనర్లు, పీఎఫ్ చందాదారుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించినట్లు ఈపీఎఫ్‌వో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సీహెచ్‌పీ శ్రావణ్ కుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన నిధి ఆప్కే నికిత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వం, పీఎఫ్ కార్యాలయం ఆధ్వర్యంలో నిధి ఆప్కే నికిత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు.

కాంగ్రెస్‌కు అండగా ఉండాలి



బోధన్‌టౌన్: ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరికాంత చారికి నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమలు చేయని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌ను ఓడించాలని కోరారు. రాష్ట్రంలో పోలీసులతో ప్రభుత్వం నడిపిస్తున్నారని, సమస్యలపై ప్రశ్నిస్తే 307 కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిజాం చక్కెర ఫ్యాక్టరీని తెరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ రూ 500, పింఛన్ రూ.4 వేలు ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నాయకులు గడుగు గంగాధర్, తాహెర్‌బిన్ హందాన్, పాషా మోయినొద్దీన్, ఖలీం, తలారి నవీన్, సాంబిరెడ్డి, గౌసొద్దీన్, ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన చార్జీలు అమలు చేయాలి

బోధన్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధుల బృందం డిమాండ్ చేసింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి జీపు యాత్రలో భాగంగా గురువారం బోధన్‌లో పలు హాస్టళ్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విఘ్నేష్, ప్రతినిధులు నాగరాజు, మహేష్, దీపిక, జవహర్, సాయికుమార్, సంధ్యారెడ్డి, అరవింద్, శివ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో అలుగు పారుతున్న పల్లె చెరువు



బాల్కొండ పోచమ్మగల్లీలో ఇళ్ల లోకి వచ్చిన వర్షపు నీరు



మెండోరా: నెహ్రూనగర్‌లో పునరవాస కేంద్రం



బాల్కొండ: జలాల్‌పూర్‌లో తెగిన రోడ్డు



మోర్తాడ్ రైల్వే స్టేషన్ మార్గంలో మొండివాగు ఉధృతి



పోతంగల్: సోంపూర్ వాగుపై రాకపోకలు నిలిపివేసిన అధికారులు



పోతంగల్ మండలం సుంకిని పాఠశాలలోకి చేరిన వరద నీరు



వర్ని: కోకల్‌దాస్ తండా వద్ద పొంగిపొర్లుతున్న వాగు



బోధన్ శివారులో నీట మునిగిన పంట పొలాలు



ఎడపల్లి: కుర్నాపల్లి, కానాకలాన్ రహదారి దుస్థితి



నవీపేట: పోతంగల్‌లో పునరావాస కేంద్రం

పొంగిన వాగులు.. తెగిన రోడ్లు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు బాధితులు పునరావాస కేంద్రాలకు తరలింపు
- తెలంగాణ, మహారాష్ట్ర రాకపోకలకు అంతరాయం

సాక్షి, నెట్‌వర్క్: ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా వాగులు పొంగి పొర్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్నిచోట్ల చెరువులు, రోడ్లు తెగిపోవడం, మరికొన్ని చోట్ల అలుగు పారుతుండటంతో గ్రామాల్లోకి వర్షపు నీరు చేరింది. పంటలు పూర్తిగా నీట మునిగాయి. పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అంధకారం నెలకొంది. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వరద ప్రాంతాలను పరిశీలించారు. మాక్లూర్ మండలం మాణిక్ భండార్ వద్ద జాతీయ రహదారి నీట మునగడంతో అధికారులతో కలిసి జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు వరద ప్రాంతాల్లో పర్యటించారు. భీమ్‌గల్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన అధాని అజయ్ భార్య అనిలకు పురిటి నొప్పులు రావడంతో ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో రోడ్డుపై వరద ప్రవహిస్తుండటంతో జేసీబీ సహాయంతో ఆమెను రోడ్డు దాటించి 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.



వేల్పూర్: అలుగుపారుతున్న మోతె పెద్ద చెరువు



సాలూరా: హున్సా, మందర్న ప్రధాన రహదారిపై నిచిన రాకపోకలు



బోధన్ శివారులో అలుగు పారుతున్న బెల్లాల్ చెరువు



దొంకేశ్వర్‌లో ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు



దొంకేశ్వర్: నికాల్‌పూర్ రోడ్డును మూసేసిన అధికారులు



ఆర్మూర్: మిర్దాపల్లి, దేగాం రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు



ఆర్మూర్: తెగిపోయిన పిప్రి, మంథని రోడ్డు



మాక్లూర్: మాందాపూర్‌లో నీట మునిగిన పంట పొలాలు



ఆర్మూర్: 44వ నంబర్ జాతీయ రహదారిపై నిలిచిన వర్షపునీరు



ఆర్మూర్: ఆలూర్ బైపాస్ రోడ్డును మూసివేసిన అధికారులు



బోధన్: 28 వ వార్డులో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న కమిషనర్



బోధన్: చిన్న మావంది, పెగడపల్లి గ్రామాల్లో చెరువును తలపిస్తున్న పంట పొలాలు

బాధ్యతల స్వీకరణ



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్ పోలీస్ శాఖ చేపట్టిన బదిలీల్లో భాగంగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి బదిలీ అయినట్లు బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన ఏసీపీగా నియమించిన విజయ్ సారథి గురువారం రాత్రి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు పట్టణంలోని సీఐతో పాటు పలువురు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల

వర్ని(మోస్రా): కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద గురువారం రైతు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. నిధులు విడుదలకు సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని రైతులకు వినిపించేందుకు స్థానిక బీజేపీ నాయకులు ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, నూతల శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, శంకర్, సుదర్శన్ గౌడ్, భూపాల్ రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలిలో గ్రామంలో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రధాని మోదీ విడుదల సందర్భంగా ప్రత్యక్ష ప్రసారాన్ని స్క్రీన్‌పై ప్రదర్శించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎం. శ్వేత, ఎం.సురేష్, విజయ్ కుమార్, బి.శ్రీ లక్ష్మీ, ఉప సర్పంచ్ పి.శ్రీనివాసరావ్, మాజీ జెడ్పీటీసీ శంకర్, రైతులు అర్జున్ రావ్, నాగం సాయిలు, శ్రీనివాసరావ్, రాజశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	బేబి(తెలుగు) - 11.00, 6.20, ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) – 2.30, రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ) 9.50
స్క్రీన్-2 –	బ్రో (తెలుగు) – 10.50, 1.45, 4.40, 7.35, 10.30
స్క్రీన్-3 –	బ్రో (తెలుగు) – 10.20, 1.15, 4.10, 7.05, 10.00
స్క్రీన్-4 –	బ్రో (తెలుగు) -9.10, 12.05, 6.35 6.35, 9.30 రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ) 3.00